ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.3 | కనిష్ఠం 27.2
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
శనివారం 12 ఏప్రిల్ 2025



ప్రభుత్వ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి : పాయల

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయల శంకర్ సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ ఆర్అండ్‌బీ అతిథి గృహం సమీపంలో కార్మికుల కోసం నిర్మిస్తున్న షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. రూ.25 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తూ షెడ్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.

దళారీలకు జొన్నలు అమ్మి నష్టపోవద్దు

బోథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రైతులు ప్రైవేట్ వ్యాపారులకు దళారీలకు జొన్నలు అమ్మి నష్టపోవద్దని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ధన్నూర్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్నలు కొనుగోలు చేయాలని కలెక్టర్‌కు లేఖ రాయడంతో స్పందించి జొన్నలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి. రాజు యాదవ్, సొసైటీ చైర్మన్ ప్రశాంత్, సహకార సంఘం డైరెక్టర్ ఉమేష్, తదితరులున్నారు.

● ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నేరడిగొండ: అధికార పార్టీని కాదని, బోథ్ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో పలువురు కాంగ్రెస్ నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భీంపూర్ మండలంలోని తాంసి(కె) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వినోద్‌తో కలిసి కాంగ్రెస్ నాయకులు భుజంగ్ రావు, రషీద్‌ఖాన్, గంగన్న, దేవన్న, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలి : ఎంపీడీవో

నేరడిగొండ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని టీడబ్ల్యూపీఎస్ గుత్పలలో గల పాఠశాలను సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. ప్రాథమిక విద్య పునాది లాంటిదని విద్యార్థులు భవిష్యత్తు ప్రాథమిక దశలోనే ఉంటుందన్నారు. అందు కోసం ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తూ విద్యాబోధన చేయాలని సూచించారు.

గ్రూప్-1లో రాష్ట్రస్థాయి ర్యాంకు

బోథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన సాయి కమల్ రాష్ట్రస్థాయిలో 113వ ర్యాంకు సాధించి మండల వాసులు ప్రశంసలు అందుకుంటున్నారు. మండల కేంద్రంకు చెందిన మల్లేష్ కుమారుడు మొదటి నుంచి చదువులో ముందు ఉండటం జరిగింది. అయితే ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ పోటీ పరీక్షలలో ఓపన్‌లో ర్యాంకు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

నేడు భజంగ్‌దళ్ హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభాయాత్ర

నేరడిగొండ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఆంజనేయ స్వామి జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో హిందూ వాహిని, భజరంగ్ ఆధ్వర్యంలో ఆంజనేయ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ అంజనేయ ప్రతిమను హిందూ వాహిని శ్రేణులు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసి పెద్ద హనుమాన్ నుంచి న్యూ హనుమాన్ వరకు పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా హిందూ వాహిని శ్రేణులు భక్తుల కోసం మజ్జిగ, తాగునీరు, ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేశారు. హిందూ సోదరులందరూ ఈ శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు విద్యుత్ సరాఫరాలో అంతరాయం

ఇచ్చోడ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ, నర్సాపూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ జాదవ్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ మెయిన్‌టనెన్స్ విద్యుత్ తీగల సవరణలతో పాటు తదితర పనులు ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బోథ్: మండలంలోని బోథ్, పోచ్చేరా సబ్ స్టేషన్‌లో మరమ్మతులు ఉండడం వల్ల శనివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఆయా సబ్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ఈ విషయమై సహకరించాలని కోరారు.

పాఠశాలను పరిశీలించిన ఏపీఎం

బోథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలను శుక్రవారం ఐకేపీ ఏపీఎం మాధవరావు సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో గల మూత్రశాలలను పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశెట్టి, తదితరులు ఉన్నారు.



వినాయక్‌చౌక్ సమీపంలో ఓ షాపింగ్ మాల్ ముందు రోడ్డు పైనే నిలిపి ఉంచిన వాహనాలు

ఎమ్మెల్యే సారూ.. ఏమీ మారలేదు!

▸▸ ఏడాదిన్నర గడిచినా.. నెరవేరని ఎన్నికల హామీ ▸▸ ఆదిలాబాద్ పట్టణంలో అస్తవ్యస్తంగానే ట్రాఫిక్ ▸▸ గాంధీచౌక్, శివాజీచౌక్ వెళ్లాలంటేనే జంకుతున్న జనం ▸▸ అధికారుల హెచ్చరికలతో ఆందోళనకు దిగుతున్న వ్యాపారులు ▸▸ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పైనే పట్టణ ప్రజల ఆశలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆదిలాబాద్ పట్టణ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే పాయల శంకర్ హామీ ఇచ్చారు. అయితే ఎన్నికలు పూర్తయి ఏడాదిన్నర గడుస్తున్నా.. ట్రాఫిక్ సమస్య ఏమీ మారలేదంటూ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2024 జనవరి 2న పట్టణ ట్రాఫిక్ సమస్యలపై మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేనే స్వయంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పర్యటించి ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అధికారులు మాత్రం ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకున్నట్లు కనిపించడం లేదంటున్నారు. ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని సినిమా రోడ్, నేతాజీ చౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, శివాజీ చౌక్, పంజాబ్ చౌక్, రైతు బజార్ ముందు ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోంది. అధికారులు చూసీచూడనట్లుగానే వ్యవహరించడంతో పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అత్యవసర సమయంలో బయటకు వెళ్లాలంటేనే ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో భయపడే పరిస్థితి ఏర్పడుతోంది.



పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల(ఫైల్)



పై ఫొటోలో కనిపిస్తున్న ట్రాఫిక్.. పట్టణంలోని ఓ షాపింగ్ మాల్ ముందు కనిపిస్తున్న పరిస్థితి. షాపింగ్ మాల్ ముందు రోడ్డు పైనే వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ఇదే పరిస్థితి కనిపిస్తున్నా.. ట్రాఫిక్ పోలీసులు మాత్రం పరిష్కార మార్గం చూపడం లేదంటున్నారు. పార్కింగ్ స్థలాలు లేకుండానే వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నా.. షాపింగ్ మాల్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు.

ఇప్పటికే పలుమార్లు వ్యాపారులతో మున్సిపల్, పోలీసులు సంయుక్తంగా సమావేశమైనా.. పరిస్థితుల్లో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదంటున్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అఖిల్ మహాజన్ పట్టణ ట్రాఫిక్ సమస్యకు ఏదో ఒక రకంగా శాశ్వత పరిష్కారం చూపాలంటూ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

'ట్రాఫిక్'కు దారి చూపుతారా?

పట్టణంలో అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ సమస్యకు అధికారులు దారి చూపుతారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పట్టణంలోని ప్రధాన కూడళ్లను కలుపుతూ రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేశారు. అయినా ట్రాఫిక్ సమస్యకు చెక్ పడినట్లు కనిపించం లేదు. టీఎస్టీవోస్ రోడ్డు నుంచి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్‌ను నిర్మించి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. అయినా అడుగడుగునా ట్రాఫిక్ సమస్యనే తలెత్తుతోంది. సెంట్రల్ డివైడర్‌కు ఇరువైపులా బైక్‌లు, ఆటోలను నిలపడంతో ఉన్న కాస్త రోడ్డు ఇరుకుగా మారిపోతోంది. సినిమా రోడ్డు మార్గంలో పెద్ద షాపింగ్ మాళ్లను నిర్వహిస్తున్నారు. కానీ ఎక్కడా పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రోడ్డు పైనే అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. కనీసం వ్యాపారులకు హెచ్చరికలు

(తరువాయి 6వ పేజీలో...)

అందరూ సహకరించాలి
: జీవన్ రెడ్డి, డీఎస్పీ, ఆదిలాబాద్



పట్టణంలో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అందరూ సహకరించాలి. ట్రాఫిక్ సమస్యతో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో వీధి వ్యాపారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించడం జరిగింది. వారికి ప్రత్యామ్నాయంగా గణేష్ థియేటర్ స్థలంలో దుకాణాల కోసం స్థలాన్ని కేటాయించాం. వ్యాపారులు అందరు సహకరిస్తేనే పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పడుతుంది. ఇచ్చిన గడువులోగా కేటాయించిన స్థలంలోకి వెళ్లి వ్యాపారం చేసుకోవాలి. వాహనదారులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలి. ఇకపై రాంగ్ పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటాం.

త్వరలోనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపుతాం
: పాయల శంకర్, ఎమ్మెల్యే, ఆదిలాబాద్



పట్టణంలోని ట్రాఫిక్ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతాం. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రత్యామ్నాయంగా గణేష్ థియేటర్ స్థలంలో వ్యాపారులకు స్థలాన్ని కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు కావాలనే ఈ విషయాన్ని వివాదంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. వ్యాపారులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించడం జరిగింది.

పూలే ఆశయ సాధనకు కృషి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా ● ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ● పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం జ్యోతిబా పూలే కృషి చేశారని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలోని పూలే విగ్రహానికి కలెక్టర్ ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధనకు ప్రతీఒక్కరు పాటు పడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూలే దంపతులు ఆడ పిల్లల చదువు కోసం ఎనలేని కృషి చేశారన్నారు. బలహీన వర్గాల కోసం సత్య శోధక్ సమాజ్ పేరిట సొసైటీ ఏర్పాటు చేసి హక్కుల కోసం పోరాటలు చేశారన్నారు. ప్రభుత్వాలు కూడా పూలే దుంపతులను ఆదర్శంగా తీసుకుంటూ అమ్మాయి చదువుకు పెద్దపీట వేస్తు సౌకర్యాలు కల్పిస్తున్నాయన్నారు. ఆడ పిల్లల చదువుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలన్నారు. ఇందులో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, బీసీ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కల దత్తు, కలల శ్రీనివాస్, మేకల అశోక్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్: అట్టడుగు వర్గాల్లోని ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయిపూలే దంపతులని ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. శుక్రవార మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూలే దంపతుల చిత్రాపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే దంపతులు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఇందులో ఏఎంసీ వైస్ చైర్మన్ బానోత్ వసంత్, డీసీసీబీ డైరెక్టర్ ఎస్‌పీ రెడ్డి, అరికెల్లా పరమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, ఉట్నూర్‌లో జ్యోతిబా పూలే జయంతి సభను సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఇందులో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి రత్నమాల, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి, ఉపాధ్యక్షుడు ఆనంద్ వెంకట్‌రావు, మండల నాయకులు రాంశావ్, పద్మ, లక్ష్మి, సురేఖ, బేబీబాయ్, విశరణ జ్యోతి, తదితరులున్నారు.



ఉట్నూర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

నేరడిగొండ: మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం బలహీన వర్గాల ఆశా జ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తి ప్రధాత జ్యోతిబా పూలే జయంతిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన నివాళులర్పించి మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైందన్నారు. నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సోనాల: మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎంపీడీవో రాజేశ్వర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమసమాజంలో నిర్మాణంలో పూలే కీలకపాత్ర పోషించారన్నారు. స్త్రీ పురుష సమానత్వం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పాయల శంకర్

ఇంద్రవెల్లి: మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ ఈవో సంజీవ్ రావు ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో సామాజిక కార్యకర్త మల్లేల సుందర్, గాయక్ వాడ్ సాగర్, బాలేరావ్ బాస్కర్, సిబ్బంది జైస్వాల్ శంకర్ లాల్, గాయక్ వాడ్ నారాయణ, ఇద్రిష్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: సంఘ సంస్కరణ కర్త, బీసీ పితామహుడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు. మండల కేంద్రంలోని వసుంధర మండల సమైక్య కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, ఎంఈవో వెంకట్రావు, బరంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమారి, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, తదితరులు పాల్గొని మహాత్మా జ్యోతిబా పూలేకు ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కుచలాపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే సావిత్రి బాయి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భీంపూర్: మండల కేంద్రం భీంపూర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నలంద ప్రియ, ఎంపీడీవో గోపాలకృష్ణ రెడ్డి, డీటీ హరిదాసు, ఎంపీవో సమీర్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ నర్సింలు, ఆర్ఐలు పంద్రే రాందాస్, విజయ్, జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్‌సాగర్, రికార్డు అసిస్టెంట్ పులి స్వామి, గంగా ప్రసాద్, శ్యామ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



నేరడిగొండలో నివాళులర్పిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇంద్రవెల్లిలో నివాళులర్పిస్తున్న పంచాయతీ సిబ్బంది

అర్ధరాత్రి అనవసరంగా తిరిగితే చర్యలు

● 'ఆపరేషన్ చబుత్ర'లో డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రాత్రి సమయంలో అవసరం లేకుండా బయట తిరగడం, ముచ్చట్లు పెట్టడం లాంటివి చేస్తే చర్యలు తప్పవని డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం అర్ధరాత్రి పట్టణంలో ఆపరేషన్ చబుత్రలో భాగంగా పట్టణంలో తనిఖీలు నిర్వహించారు. వన్ టౌన్, టూ టౌన్ పరిధిలో అనవసరంగా బయట ఉన్న యువకులను స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. రాత్రి సమయాల్లో బయట తిరగొద్దని సూచించారు. పది గంటల తర్వాత ఎవరైన బయట కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. అర్ధరాత్రి పట్టణంలో అవసరంగా, అకారణంగా తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి కారణం లేకుండా ఇండ్ల బయట తిరిగే వారిపై ఇక నుంచి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రోడ్లు, గద్దెలు, హోటళ్ల ఎదుట, ప్రధాన కూడళ్ల వద్ద విధుల అనవసరంగా కూర్చొద్దని సూచించారు. రాత్రి 10 గంటల 30 నిమిషాలకు అత్యవసర దుకాణాలు మినహా ఇతర దుకాణాలను మూసి వేయాలనిన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆపరేషన్ చబుత్రను చేపట్టామన్నారు. ఇందులోవన్ టౌన్, టూ టౌన్ సీఐలు సునీల్ కుమార్, కమలకర్, పోలీసులు పాల్గొన్నారు.



స్టేషన్‌లో యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

నీటి సమస్యపై సీఎం క్యాంప్ ఆఫీస్ ఆరా

● నిరంతర నీటి సరఫరా చేపడతామన్న అధికారులు

తలమడుగు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని రత్నాపూర్ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో 'కన్నీటి కష్టాలు' అన్న శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీనిలో భాగంగా హైదరాబాదులోని సీఎం క్యాంప్ ఆఫీస్ నుంచి స్థానిక అధికారులకు ఫోన్ చేసి నీటి సమస్యపై ఆరా తీశారు. దీంతో జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ చంద్రమోహన్, డీఈ దేవయ్య, ఏఈ ఈ. సాయిరాంలు రత్నాపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ సభ ఏర్పాటు చేసి నీటి సమస్యపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న నీటిని నిరంతరం రెండు పూటలా అందించాలని కోరారు. కరెంటు లేని సమయంలో ట్యాంకర్ ద్వారా అందించాలని గ్రామస్థులకు అధికారులకు విన్నవించారు. స్పందించిన అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల రత్నాపూర్ గ్రామానికి నిరంతరం నీటి సరఫరా అయ్యేవిధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో నీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్థులకు విన్నవించారు. కాగా నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానిక ఆదివాసీ, గిరిజనులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



గ్రామస్థులతో మాట్లాడుతున్న నీటి పారుదల శాఖ అధికారులు

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

● ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి

జైనథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ డివిజన్ పరిధిలోని పెన్‌గంగా ఇతర నదుల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, వారిపై పీడీపీపీ యాక్ట్ నమోదు చేస్తామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం జైనథ్ మండలంలోని సాంగ్వి(కె) గ్రామంలో పెన్‌గంగా నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లు ఒక జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల డ్రైవర్లు గంగాధర్ షేక్ మాసిన్, వెంకటేష్, సతీష్‌లను అరెస్టు చేశారు. దీంతో పాటు వాహనాల యజమానులు వంగల తిరుపతి రెడ్డి, రాకేష్ రెడ్డి, కొండా లక్ష్మణ్, జ్ఞానేశ్వర్‌లతో పాటు ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్న పెందూర్ గణేష్, పెందూర్ మాధవ్, నాగుల నరేష్‌లపై సెక్షన్ 3 పీడీపీపీ కింద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సీఐ డి.సాయినాథ్, ఎస్సై వి.పురుషోత్తంలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బతో రైతు మృతి

భీంపూర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలం కరంజి (టీ)లో నిరుపేద రైతు వడదెబ్బ లక్షణాలతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. వెట్టి పురుషోత్తం(40) అనే గిరిజన రైతు గురువారం పగలంతా తన చేనులో పని చేసి ఇంటికి వచ్చాడు తీవ్రమైన ఎండ ప్రభావంతో వాంతులు విరోచనాలు చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు 108కు ఫోన్ చేసిన రోడ్డు బాగలేని కారణంగా ఆలస్యం అవుతుందని భావించి ప్రైవేట్ వాహనంలో మహారాష్ట్ర మండివి వైపు బయలుదేరారు. అయితే గురువారం రాత్రి 11గంటల ప్రాంతంలో మార్గంమధ్యలో మృతి చెందాడు. పురుషోత్తంకు భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్థులు కోరుతున్నారు.

ఆదిలాబాద్ భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ ఎన్నిక

● జిల్లా శాఖ అధ్యక్షుడిగా కేతిరెడ్డి కృష్ణారెడ్డి నియామకం

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలకు ఆల్ ఇండియా క్షేత్ర పర్యటన ప్రముఖ్ దోనూరి రాము ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో కేతిరెడ్డి కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అలాగే ఉపాధ్యక్షునిగా బలవంతు గిత్తే కార్యదర్శిగా సి.వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆడెపు శ్రీనివాస్ అలాగే 21 మంది సభ్యులతో జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. అన్నదాతలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల పరిరక్షణకు పని చేస్తానని పేర్కొన్నారు. రైతులను సంఘటితం చేస్తూ పంటల సాగులో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్‌పై సీడీపీవో విచారణ

బోథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేండ్లపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్ గ్రామానికి రాకుండా మరో వ్యక్తిని నియమించుకొని సరైన విద్యా బోధన చేయడం లేదని, అంతేగాక చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదని ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో శుక్రవారం సీడీపీవో వినూత్న, సూపర్‌వైజర్ లలితలు అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు అంగన్‌వాడీ టీచర్ గ్రామానికి సరిగా రావడం లేదని, పిల్లలకు సరైన భోజనం అందడం లేదని వివరించారు. దీంతో సీడీపీవో మాట్లాడుతూ శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకాకుండా రెండు, మూడు నెలల్లో కొత్తగా ఉపాధ్యాయులు వస్తారని, ప్రస్తుతం ఉన్న అంగన్‌వాడీ టీచర్‌ను బదిలీ చేస్తామని అన్నారు. ఏది ఏమైనా అంగన్‌వాడీ కేంద్రాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు గ్రామస్థులు కోరారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

● డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. శనివారం ప్రత్యేక తనిఖీ బృందం జిల్లాలోని గజానన్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, మమత నర్సింగ్ హోమ్ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ చట్టరీత్యా నేరమన్నారు. ఈ చట్టాన్ని బలోపేతంగా అమలు చేయడంలో కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అగ్నిమాపక పరికరాలను పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాధన, ఆదిలాబాద్ రిమ్స్ గైనకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి, మిషన్ కోఆర్డినేటర్ యశోద, పోలీసు అధికారి వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

● పీహెచ్‌సీల్లో అవగాహన కల్పించాలి

వేసవిలో వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటిపై ఆయా పీహెచ్‌సీల్లో వైద్యం అందించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం డీఎంహెచ్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన వేసవి రుగ్మతలపై ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి అబ్దుల్ వసే వైద్యులకు ఈ విషయమై అవగాహన కల్పించారు. అదే విధంగా ఎన్సీడీ కార్యక్రమాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ఎన్సీడీ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే స్క్రీనింగ్ కొనసాగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 30ఏళ్లు పైబడిన వారు 3లక్షల 60వేల మంది ఉన్నారన్నారు. వీరిలో డయాబెటిస్‌తో బాధపడుతున్న వారు 15 వేలు, హైపర్ టెన్షన్ 31 వేల మంది ఉన్నారని గుర్తించడం జరిగిందన్నారు. వీరికి స్క్రీనింగ్ కొనసాగుతుందని, ఇప్పటి వరకు 87 శాతం పూర్తయ్యిందని, మరో 15 రోజుల్లో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు జరిగిందన్నారు. జిల్లాలో ఏప్రిల్ ప్రారంభంలోనే 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సలపై వైద్యులకు తెలియజేశామన్నారు. పీహెచ్‌సీలతోపాటు రిమ్స్ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్సీడీ అధికారి డాక్టర్ శ్రీధర్, క్షయ నివారణ అధికారి సుమలత, వైద్యాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

సామాజిక న్యాయం కోసం పూలే కృషి

● సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు

జైనథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సమాజంలో సామాజిక న్యాయం కోసం మహాత్మా జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేశారని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లంక రాఘవులు అన్నారు. శుక్రవారం జైనథ్ మండలంలోని ఆడ గ్రామంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందులో జిల్లా కమిటీ సభ్యులు ఆత్రం కిష్టన్న, బొజ్జ ఆశన్న, సీపీఎం అడ శాఖ కార్యదర్శి ఆత్రం శ్యాంరావ్, జగన్ భీంరావ్, స్వామి, రాము, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: ఆదివాసీ గిరిజన ప్రాంత నార్నూర్, గాదిగూడా మండలంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అన్నాబాహు సాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు నార్నూర్ మాజీ సర్పంచ్ బి.గజానంద్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉమ్మడి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే, కోరేల మహేందర్, బర్కుంబే రాజు, రాము పాల్గొన్నారు.

బోథ్: బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేశారని మానం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మానం అనిల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని లక్ష్మి సొసైటీ కార్యాలయం వద్ద జ్యోతిబాపూలే జయంతిని నిర్వహించారు. గంగుల మల్లేష్, జక్కుల వెంకటేష్, వేముల కిష్టయ్య, కారడుగుల ఆనంద్, తదితరులు ఉన్నారు.

మావల: స్త్రీ అభ్యున్నతికి, బాలిక విద్య, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే దేశానికి చేసిన సేవలు యావత్ భారతదేశం ఎన్నటికీ మరిచిపోలేదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వారి జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లోని బీసీ స్టడీ సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతిరావ్ పూలే గారి విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు.

క్రాప్ లోన్ రెన్యూవల్ కోసం పడిగాపులు

జైనథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని కరంజి గ్రామంలో గల తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంకులో శుక్రవారం ఆయా గ్రామాల రైతులు తమ పంట రుణాల రెన్యూవల్ కోసం క్యూకట్టారు. కరంజి గ్రామీణ బ్యాంకులో వందల మంది రైతులకు సంబంధించి బ్యాంక్ ఖాతాలు ఉన్నాయి. వ్యవసాయ రుణం రెన్యూవల్ కోసం కేవలం 15 మంది రైతులకు సంబంధించి డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ నిర్వహిస్తున్నారు. దీంతో రైతుకు సంబంధించిన వ్యవసాయ రుణాలు వడ్డీ మాఫీ తేదీ దగ్గర పడుతుండడంతో రైతులు తమ డాక్యుమెంట్‌లను క్యూలో పెట్టి మండుతున్న ఎండ భరించ లేక ఒక షెడ్డులో పడిగాపులు కాస్తున్నారు. దీంతో వడ్డీ మాఫీకాక రైతులు తల్లడిలుతున్నారు. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ సతీస్‌దేశ్‌పాండే తగు చర్యలు తీసుకుని రోజుకు 50 మందికి రెన్యూవల్ చేయాలని గ్రామాల రైతులు కోరుతున్నారు.

కూలీలకు అంబలి, నీళ్లు పంపిణీ చేయాలి

ఉట్నూర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ కూలీలకు ప్రజా ప్రభుత్వం రూ.12వేలు ఆర్థిక భరోసా వెంటనే విడుదల చేయాలని, అలాగే పని ప్రదేశంలో అంబలి, మంచినీళ్లు సరఫరా చేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు భరత్ చౌహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని గంగాపూర్ శివారులో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

'అభివృద్ధికి చర్యలు తీసుకోండి'

బోథ్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని నక్కలవాడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నాలుగు గిరిజన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆత్మ మాజీ చైర్మన్ పూల మల్లేష్ తహసీల్దార్ సుభాష్ చంద్రబోస్‌కు విన్నవించారు. ఈ మేరకు ఆయా గ్రామాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం తహసీల్దార్‌కు అందజేశారు. ఇందులో మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుంట వెంకటరమణ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మడావి భీమ్రావు, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు మేడిచర్ల ప్రవీణ్, తదితరులున్నారు.

ఎమ్మెల్యే సారూ.. ఏమీ మారలేదు!

(5వ పేజీ తరువాయి...)

కూడా చేయక పోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రోడ్డుపై ఆటోలు, కార్లు, బైక్‌లను పార్కింగ్ చేస్తూ నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లో చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ఆసుపత్రుల ముందు రోడ్డుపైనే వాహనాలను పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఆర్టీసీ బస్టాండ్ పరి సర ప్రాంతాలతో పాటు ఎన్టీఆర్ చౌక్, కలెక్టర్ చౌక్, ప్రధాన కూడళ్లలోనే ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

తరలింపుపై ముదురుతున్న వివాదం

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపేందుకు అధికారులు ప్రయత్నాలు చేయడం కొత్త వివాదానికి దారి తీస్తోంది. దీనికి రాజకీయ రంగును పూస్తూ కొంత మంది నేతలు ఆందోళనకు దిగడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వీధి వ్యాపారులకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలంటూ కొంత మంది నేతలు వ్యాపారులతో కలిసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాల్సిన కొంత మంది ప్రజాప్రతినిధులే ఈ విధంగా వ్యవహరించడం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. గణేష్ థియేటర్ స్థలంలో వ్యాపారులకు అవకాశం కల్పిస్తామని అధికారులు చెబుతున్నా.. వినిపించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికే వీధి వ్యాపారులను గుర్తించిన అధికారులు లక్కీ డ్రా ద్వారా దుకాణాలకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించారు. మున్సిపల్ అధికారులు, పోలీసులు కలిసి వ్యాపారులతో సమావేశమై తీసుకోబోయే చర్యలపై అవగాహన కల్పించినా.. ఆశించిన స్థాయిలో ప్రయోజనం కనిపించడం లేదంటున్నారు.

ఉండంలో ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

తలమడుగు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉండం గ్రామానికి చెందిన ఆసరా వెంకటి(26) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అంజమ్మ పేర్కొన్నారు. ఎస్సై వివరాల ప్రకారం.. ఉండం గ్రామానికి చెంది ఆసరా వెంకటితో గత రెండు నెలల క్రితం భార్య గొడవ పడి అత్తగారింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి తాగుడుకు బానిసై తాగినమైకంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కాలి బూడిదైన జొన్న, మొక్కజొన్న పంటలు

సిరికొండ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి చేతి కొచ్చిన జొన్న, మొక్కజొన్న పంటలు కాలి బూడిదైన ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సిరికొండకు చెందిన సాయిని స్వామి, సాయిని భూమన్నలు జొన్న, మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారు. అయితే స్వామి చేనులో గల ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్ సర్క్యూట్‌తో నిప్పురవ్వలు చెలరేగి చుట్టూ ఉన్న పంట చేలల్లోకి మంటలు వ్యాపించడంతో చేతి కొచ్చిన జొన్న, మొక్కజొన్న పంటలు, పైపులు కాలి బూడిదయ్యాయి. కాగా, ఘటనా స్థలానికి చేరుకున్న రెవెన్యూ అధికారులు రూ.లక్షా 57 వేల వరకు పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. రైతులకు జరిగిన పంట నష్టపరిహారం నిమిత్తం ఈ ప్రాథమిక నివేదికను కలెక్టర్‌కు పంపించడం జరి గిందని తహసీల్దార్ తుకారం తెలిపారు.



కాలి బూడిదైన పంటలను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు, నాయకులు

నిర్మల్ జిల్లాలో ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలే జయంతి



జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్



జాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయంలో జ్యోతి బాపూలే జయంతి



ముథోల్‌లో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలను శుక్రవారం నిర్మల్ జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ... అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతి బాపూలే అని కొనియాడారు. అస్పృశ్యత, అంటరాని తనం, కుల వివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు జ్యోతి బాపూలే పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తి దాయకమన్నారు. ఆనాటి కాలంలో ఉన్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి మహిళల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ... మహాత్మా జ్యోతి బాపూలే తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళల విద్యకు ఆజన్మాంతం కృషి చేశారని తెలిపారు. మహిళా విద్యను ప్రోత్సహించడానికి దేశంలోనే మొట్టమొదటిసారిగా తొలి బాలిక పాఠశాలను ప్రారంభించారన్నారు. జ్యోతి బాపూలే జీవిత చరిత్రను బావితరాలకు తెలియజేసే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. జిల్లా కేంద్రంలో జ్యోతి బాపూలే భవనం, విగ్రహం ఏర్పాటు కోసం పలువురు సంఘ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేయగా, జ్యోతి బాపూలే భవన ఏర్పాటు దిశగా ప్రయత్నం చేస్తామని అదనపు కలెక్టర్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్‌గౌడ్, మైనారిటీ అధికారి మోహన్‌సింగ్, సీపీవో జీవరత్నం, ఎల్డీఎం రామ్‌గోపాల్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు నర్సాగౌడ్, భాస్కర్, ప్రభాకర్, మనోజ్, ఎం. సత్యనారాయణగౌడ్, ఇతర నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ కల్చరల్/నిర్మల్ అర్బన్/నిర్మల్ రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్ర జ్యోతి) : మహాత్మాజ్యోతి బాపూలే జయంతి నిర్మల్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డీఎం పండరి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే విశేషకృషి చేశారన్నారు. విద్యుతోనే మార్పు సాధ్యమని నిరూపించిన మహా వ్యక్తి పూలే అని కొనియాడారు. సహా మేనేజర్ రాజశేఖర్, ఎంఎఫ్ నవీన్‌కుమార్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ నివాళులర్పించారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్మల్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు రీజనల్ మేనేజర్ డీవీఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ డీవీఎస్ రామారావు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో పలువురు బ్యాంక్ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : విద్య వ్యాప్తి ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని ఆ ఆశయ సాధనకే తన జీవితాన్ని దార పోసిన మహాత్మా జ్యోతి బాపూలే జీవితం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలను ఖానాపూర్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతి బాపూలే అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మునిసపల్ మాజీ చైర్మన్లు రాజుర సత్యం, అంకం రాజేందర్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మైనార్టీ మండల అధ్యక్షులు సలీం ఖాన్, షౌకత్ పాషా, మండల నాయకులు పరిమి సురేష్, అశోక్, ద్యావతి రాజేశ్వర్, మదిరే సత్యం, జూలి, శారు, నర్సయ్య, తదితరులున్నారు.

మహాత్మాజ్యోతి బాపూలే జయంతి వేడుకలను శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ మాట్లాడుతూ... విద్యను ఆయుధంగా చేసుకుని అణచి వేతకు వ్యతిరేకంగా పోరాడిన దార్శనికుడు మహాత్మాజ్యోతి రావుపూలే అని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శనిగారపు శ్రావణ్, డీఆర్‌బీఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, మాజీ సర్పంచ్ మహేందర్, ఖానాపూర్ మాజీ ఉప సర్పంచ్ కారింగుల సుమన్, పుప్పాల గజేందర్, కాలేరి దివాకర్, పెద్ది మల్లేష్, తదితరులున్నారు.

మహాత్మాజ్యోతి బాపూలే జయంతి వేడుకలను మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ.. సమాజంలో విద్య వ్యాప్తి, స్త్రీ, పురుష సమానత్వం, పేదరిక నిర్మూలన అనే అంశాలపై జ్యోతి బాపూలే నిరంతరం పరితపించారని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్‌రావు, కుర్రశేఖర్, తదితరులున్నారు.

ముథోల్‌లో పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

ముథోల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా జ్యోతి రావు పూలే దంపతులు సమాజానికి ఆదర్శ ప్రాయులని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్ జ్యోతి రావు పూలే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివకుమార్, జ్యోతి రావు పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు పోతన్న యాదవ్, బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి, వీడీసీ అధ్యక్షుడు విఠల్, మాజీ సర్పంచ్‌లు, ఆయా సంఘాల నాయకులు, యువకులు, నిర్వాహక కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భైంసా రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి పూలే 198వ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. సురేష్ మాట్లాడారు.ఉపాధ్యాయులు గణపతి, పండరి, జి. రాజేశ్వర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్ల తర్వాత.. ఒకచోట కలిసిన బాల్య మిత్రులు



ఒక్కచోట చేరిన 1975 నాటి విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : ఇప్పుడా అప్పుడా.. 50 ఏళ్ల క్రితం నాటి మిత్రులు ఒక్కచోట కలిశారు. 1975 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా దూద్‌గాం సీఎస్ఐ మిషనరి పాఠశాలలో చదువుకున్న వారంతా శుక్రవారం నిర్మల్ సమీపంలోని సిర్గాపూర్ వద్ద గల ఫామ్ హౌస్‌లో గెట్ టు గెదర్‌లో పాల్గొన్నారు. తమకు చిన్నప్పుడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుని వారి అనుభవాలు పంచుకున్నారు. చాలా మంది తమ తోటి సహచరులు మరణించగా వారి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ కూడా అయ్యారు. పిల్లలు, మనుమలు, మనుమరాళ్లు అయిన తరువాత ఇన్నేళ్లకు చిన్ననాటి మిత్రులు ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందని చెప్పారు. భవిష్యత్‌లో తాము చదివిన పాఠశాల అభివృద్ధికి ఏదైనా సహాయం చేయాలని నిర్ణయించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా వృద్ధాప్యంలో వారంతా పిల్లల్లా మారిపోయి సంబరంగా గడిపారు. కార్యక్రమంలో మునిగెల సూర్యం, రమాదేవి, స్వర్ణ, రాజేశ్వర్, తార, బెన్నీ, సారథి సహా 20 మంది మిత్రులు ఒకచోట కలుసుకున్నారు.

మంత్రులను కలిసిన మాజీ మంత్రి అల్లోల

లక్ష్మణచాంద/నిర్మల్ కల్చరల్ ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలను శుక్రవారం కలిశారు. ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్‌లకు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితో పాటు డీసీసీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం నిర్మల్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, జిల్లా ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బస్సులు ఏర్పాటు చేయాలని మంత్రులకు వినతి

సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించేందుకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్‌బాబులకు వినతిపత్రం అందజేశారు. మహారాష్ట్రలోని పలు ప్రాంతాలను సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి మాక్స్ సంఘ సభ్యులు సందర్శించనున్నారని తెలిపారు.

'పదేళ్లలో ఊహకందని అభివృద్ధి'

దస్తురాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ పార్టీ నేతృత్వంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గత పదేళ్లలో ఊహకందని అభివృద్ధి సాధించిందని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రేవోజీపేట్ గ్రామంలో గావ్ చల్.. బస్తీ చల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని సీతారామాలయంలో బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొడిమెల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దాసరి వెంకట రమణ, సాగర్‌గౌడ్, నాయకులు హన్మ గౌ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో వర్క్‌షాప్

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ తెలంగాణ సంఘటన పర్వ్‌లో భాగంగా సంఘటన సంరచనా ప్రబారీల జిల్లా వర్క్ షాప్ శుక్రవారం జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.

కేంద్రం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది

సోన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్, గాంధీ, చాకలి ఐలమ్మ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికతో ప్రదర్శన జరిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుకర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు వేణి రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జడ్పీ సీఈవో

నర్సాపూర్(జి), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నందన్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను జడ్పీ సీఈవో గోవింద్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల పని మొదలైన వాటిని సందర్శించారు. రాజీవ్ యువశక్తి పథ కంపై అవగాహన కల్పించి అర్హత గల వారు అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

'మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి నెలకొల్పాలి'

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఎన్కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించిందని కేంద్రం స్పందించి శాంతి నెలకొల్పేందుకు ముందుకు రావాలని పలువురు కార్మిక, రైతు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం టీఎన్జీవో సంఘ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వంచర్యలు జరిపి రాజ్యాంగ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్ఎన్ రెడ్డి, నూతన్‌కుమార్, కే.రాజన్న, రామలక్ష్మణ్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

భైంసా మున్సిపల్ కార్యాలయంలో
మగ్గుతున్న పీఎం స్వనిధి యోజన ప్రచార బోర్డులు

● ప్రధాని మోదీ చిత్రపటంతో వీధి వ్యాపారులకు బోర్డులు ● పంపిణీని విస్మరించిన మెప్మా నిర్వాహకులు

భైంసా, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్యపు వైఖరి విధానాలకు, మెప్మా అధికారులు, సిబ్బంది బాధ్యతారాహిత్య చర్యలు తోడవ్వడం మూలంగా పీఎం స్వనిధి ప్రచార సామాగ్రి పంపిణీకి నోచుకోకుండా పోతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటంతో రూపొందించి భైంసా మున్సిపల్ కార్యాలయానికి సరఫరా అయిన పీఎం స్వనిధి యోజన పథకపు బోర్డులో ఏడాదికి పైగా కాలం నుంచి మున్సిపల్ కార్యాలయంలోనే మగ్గిపోతున్నాయి. వేయికి పైగా ప్రచారబోర్డులు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో ఒక మూలన దుమ్ముపట్టి పోతున్నాయి.

● వీధి వ్యాపారులకు వరంగా
పీఎం స్వనిధి యోజన పథకం

కరోనా సమయంలో ఆర్థిక సమస్యలతో సతమత మైన మున్సిపల్ కేంద్రాల్లోని వీధి వ్యాపారులకు తోడ్పాటు నిచ్చేందుకు గాను కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరములో పీఎం స్వనిధి యోజన పథకానికి శ్రీకారం చుట్టింది. బ్యాంక్‌ల ద్వారా రుణాలు అందించి వారికి చేయూతనిచ్చింది.

● భైంసాలో 3,435 వీధి వ్యాపారుల గుర్తింపు

పీఎం స్వనిధి యోజన పథకం కోసం గాను భైంసా మున్సిపల్ పరిధిలో మొత్తం 3,435 మంది వీధి వ్యాపారులను మెప్మా ద్వారా గుర్తించారు. వీరిలో రుణం కోసం గాను 2,839 మంది దరఖాస్తు చేసుకోగా తొలి విడతగా 2,736 మందికి రూ.10 వేల చొప్పున రుణాలు అందించారు. సంబంధిత రుణాలు సక్రమంగా చెల్లించిన వారిలో 1,991 మంది వీధి వ్యాపారులకు రెండవ విడత కింద రూ.20 వేల చొప్పున రుణాలుగా అందించారు. తదుపరి సక్రమంగా చెల్లించిన వారిలో 1085 మందికి రూ.50 వేల చొప్పున రుణంగా అందించారు.

● ప్రధాని మోదీ చిత్ర పటంతో ప్రచార బోర్డులు

పీఎం స్వనిధి యోజన పథకం ద్వారా లబ్ధిపొందిన వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ చిత్ర పటంతో ప్రచార బోర్డులను సరఫరా చేసింది. పథకం ద్వారా లబ్ధిపొందిన ప్రతి వీధి వ్యాపారి పేరు, చిరునామ తదితర వివరాలు బోర్డులో పొందుపరిచారు. సంబంధిత ప్రచార బోర్డులను వీధి వ్యాపారులు తాము నిర్వహిస్తున్న వ్యాపార కేంద్రం వద్ద ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వం భైంసా మున్సిపల్ కార్యాలయానికి వేయికి పైగా ప్రచార బోర్డులను సరఫరా చేసినప్పటికి మున్సిపల్,మెప్మా అధికారులు వాటిని వీధి వ్యాపారులకు పంపిణీ చేసే విషయాన్ని విస్మరించారు. ఫలితంగా ఏడాదికి పైగా కాలం నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటంతో సరఫరా చేసిన ప్రచార బోర్డులు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో మగ్గిపోయి దుమ్ముపట్టిపోతున్నాయి. మెప్మా ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి ప్రచార బోర్డులను లబ్దిదారులైన వీధి వ్యాపారులకు అందించి వాటిని వ్యాపార స్థలి వద్ద ఏరాౄటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



ప్రధాని మోదీ చిత్రపటంతో వీధి వ్యాపారుల పేరిట రూపొందించిన ప్రచార బోర్డులు



భైంసా మున్సిపల్ కార్యాలయం


మెప్మా విభాగంలో మూలన పెట్టిన ప్రచార బోర్డుల బాక్స్‌లు

ఖాళీ జాగా.. వేసేయ్ పాగా!

● ఆదిలాబాద్‌లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలో ప్రభుత్వ స్థలాల కబ్జాకు అసలు అడ్డు అదుపే లేకుండా పోతుంది. ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు. రాత్రికి రాత్రే రెడీమేడ్ టేలలను ఏర్పాటు చేస్తూ కబ్జాలు చేసేస్తున్నారు. మొదట గుట్టుచప్పుడుకాకుండా రాత్రి వేళల్లో టేలాలు వేసి కొన్ని రోజుల తర్వాత ఎవరు అభ్యంతరం చెప్పకపోతే ఏదో ఒక వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నారు. కొంత మంది నేతలు, వ్యాపారులు పట్టణంలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలను కబ్జా చేస్తూ టేలాలు వేసి అద్దెలకు ఇవ్వడం అలవాటుగానే మారుతుంది. అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేస్తే రాజకీయ నేతల అండతో పెత్తనం చెలాయిస్తున్నారు. కొంత మం ది నేతలు నెలకు అక్రమ టేలాలపై లక్షల్లో అద్దెలు వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో తెలుస్తునే ఉంది. ఇదంతా మున్సిపల్ అధికారులకు తెలి సినా తెలియనట్లుగానే వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేక పోలేదు.


ఆదిలాబాద్ ఆర్అండ్‌బీ కార్యాలయం ముందు అక్రమంగా ఏర్పాటు చేసిన టేలా

పగలే వెన్నెల.. పట్టించుకోరా..!?

భైంసా, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో వీధి లైట్లు ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. మున్సిపల్ అధికార వర్గం అనుసరిస్తున్న అలసత్వ విధానాలను అసరగా తీసుకుంటున్న విద్యుత్ నిర్వాహణ సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళలో వేసిన విద్యుత్ లైట్లను ఉదయం వేళలో ఆపివేయాలనే విషయాన్ని విస్మరిస్తున్నారు. ఫలితంగా విద్యుత్ వినియోగం దుబారా అవుతోంది. దీనికి తోడు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో గల వీధి లైట్లకు ఆన్, ఆఫ్ స్విచ్చులు లేకుండా పోయాయి. దీంతో సం బంధిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కొనసాగిన సమయ మంతా వీధి లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మున్సిపల్ అధికార వర్గం ఇకనైనా స్పందించి పట్టణ పరిధిలో వీధి లైట్ల నిర్వాహణ వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


భైంసాలోని ఏపీ నగర్ కాలనీ జాతీయ రహదారి మార్గంలో ఉదయం వేళలో వెలుగుతున్న వీది లైటు

ఆ రహదారిపై వెళ్లాలంటేనే బెంబేలెత్తుతున్న వాహనదారులు

● ఇచ్చోడ ప్రధాన రహదారి విస్తరణ పనులతో వాహనదారులకు తప్పని తిప్పలు


మురుగుకాలువలోకి దూసుకెళ్లిన ఆటో


కంకర దారిలో ఇరుక్కుపోయిన ఆటో.. అవస్థలు పడుతున్న ప్రయాణికులు

ఇచ్చోడ, ఏప్రిల్, 11 (ఆంధ్రజ్యోతి) : ఇచ్చోడ ప్రధాన రహదారి విస్తరణ పనులు ఏమో గానీ వాహనదారులు మాత్రం బెంబేలెత్తుతున్నారు. ఇచ్చోడ పుర వీధుల నుంచి ప్రధాన రహదారిపైకి రావాలంటే తలలు పట్టుకుంటున్నారు. రోడ్డుపై వేసిన కంకరలో పదేపదే వాహనాలు ఇరుక్కుపోతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. ఆటోలు, కార్లు కంకరలో కూరుకుపోతున్నాయి. ఇలా ద్విచక్ర వాహనదారులు జారి పడుతుండడంతో చిన్నపాటి గ్రాయాలవుతున్నాయి. కార్లు, ఆటోలు ఇరుక్కపోవడంతో పక్కనున్న మురుగుకాలువలోనికి దూసుకెళ్తున్నాయి. దీంతో వాహనాలు తీవ్ర దెబ్బతింటున్నాయని వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

హనుమాన్ జన్మదినోత్సవానికి
ముస్తాబైన అంజనేయస్వామి ఆలయాలు


భైంసాలో ముస్తాబైన కమలాపూర్ గుట్ట దక్షిణముఖి హనుమాన్ విగ్రహం


విద్యుత్ దీపాలతో బ్రహ్మణ్‌గల్లి దాస్ హనుమాన్ మందిరం

భైంసా, ఏప్రిల్ 11 (అంధ్రజ్యోతి) :డివిజన్ పరిధిలోని అంజనేయ స్వామి ఆలయాలు శనివారం జరిగే హనుమాన్ జన్మదిన ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నిర్వాహక కమిటీ సభ్యులు ఆలయాల్లో ఉత్సవాలకు ఘనమైన ఏర్పాట్లు చేపట్టారు. రంగులు వేసి శోభయమానం గా తీర్చిదిద్దారు.విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎండల తీవ్రత అధికంగా ఉంటున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గాను ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లు చేపట్టారు. తాగు నీటి వసతి కోసం గాను ఉత్సవాలు నిర్వహింపబడే ఆలయాన్నింటిలోనూ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న దృష్ట్యా ఆ దిశగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. పట్టణ శివారు ప్రాంతంలోని కమలాపూర్ గుట్ట హన్మాన్ ఆలయంలో వేకువ జాము నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. భట్టి గల్లి, ఫులేనగర్, రాజీవ్ నగర్, పిప్రి కాలనీ, శివాజీనగర్, కిసాన్‌గల్లి, బ్రహ్మణ్ గల్లి, కూరగాయల మార్కెట్, బజాజ్ జిన్నింగ్ ప్యాక్టరీ,వినాయక్ నగర్ ఏరియా తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండనుంది. ఇక్కడి ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ప్రతీ ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న దాన కార్యక్రమాలను చేపడతారు.

ఎండలతో పశువులు జాగ్రత్త

● వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ● నీడ పట్టున ఉంటేనే రక్షణ
● వడదెబ్బతో తగ్గనున్న పాల దిగుబడి ● జాగ్రత్తలు పాటించకపోతే నష్టమే

భైంసా, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండుటెండలు జీవకోటికి ప్రాణాంతకంగా మారుతున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అడుగు బయట పెట్టాలంటే ప్రజలే జంకుతుంటారు. అలాంటిది నోరు లేని పశులకు ఎండలు మరింత ప్రమాదకరంగా మారనున్నాయి. వడదెబ్బ తగిలి మృత్యువాతపడే ప్రమాదం ఉంది. వడదెబ్బ తగిలితే మూగ జీవాల పరిస్థితి దయనీయంగా మారుతోంది. అయితే రైతులు వాటి పరిస్థితి గమనించి ముందస్తుగా వడదెబ్బ తగలకుండా , వడదెబ్బ తగిలాక నివారణ కోసం తగు చర్యలు తసుకోవాల్సిన అవసరం ఉంది. పశువులు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ తగిలాక చేయాల్సిన చికిత్సల గురించి భైంసా పశువైద్యాధికారి డా.విఠల్ పలు సూచనలు చేశారు.

● ఉష్ణోగ్రత, గాలిలో తేమ ఎక్కువైనప్పుడు పశువులు ఎక్కువగా వడదెబ్బకు గురవుతాయి.


● పశువులకు గాలి ప్రసరణ లేని ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో కిక్కిరిసి ఉంచినప్పుడు నీటి సౌకర్యం లేనప్పుడు అధిక శ్రమకు గురవుతాయి. వడగాల్పులు వీచినప్పుడు పశువులు వడదెబ్బకు గురవుతాయి.

● తెల్లజాతి కంటే నల్లజాతి పశువులు ఎక్కువగా గురవుతాయి.

● వేసవిలో బయట కంటే పశువుల శరీర ఉష్ణోగ్రత అధికంగా ఉన్నప్పుడు మెదడులోని హైపోథాల మస్ స్వేద గ్రంథుల నిర్వహణపై పర్యవేక్షణ కోల్పోతుంది. దీంతో ఎలక్ట్రోలైట్స్ కోల్పోయి శరీర ప్రక్రియ మందగిస్తుంది.

● శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు శ్వాస, గుండె, నాడీవేగం పెరుగుతాయి. మూత్రపిండాలు పనిచేయక పోవడంతో మూత్ర విసర్జన కుంటుపడుతుంది.

● ఆరోగ్య పరిస్థితి విషమించి అపస్మారక స్థితిలోకి వెళ్లి శ్వాస ఆడక మరణిస్తాయి.


కాలువ నీటిలో మూగజీవాలు

వడదెబ్బ లక్షణాలు

● వడదెబ్బ తగిలిన పశువుల శరీర ఉష్ణోగ్రత 103 కంటే ఎక్కువగా ఉంటుంది.

● చర్మం సున్నిత త్వం కోల్పోయి గట్టిపడుతోంది. నోటి వెంట చొంగ పడుతుంది.

● అధిక దాహనం కలిగి శరీర ఉష్ణోగ్రత 104 దాటితే శ్వాస పీల్చడం కష్టమవుతోంది. ఫిట్స్ లక్షణలతో పశువులు క్రమంగా అపస్మారక స్థితిలోకి వెళ్లి మరణిస్తాయి.

● వడదెబ్బ ప్రభావం వల్ల చూడి పశువుల్లో గర్భస్రావాలు సంభవిస్తాయి. పశువుల్లో పునరుత్పత్తి ప్రక్రియకుంటు పడి తత్కాలిక వంధ్యత్వం సంభవిస్తుంది. పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుంది.


చెట్టు కింద సేద తీరుతున్న మూగజీవాలు

చేయాల్సిన చికిత్సలు

● వడదెబ్బకు గురైన పశువులను వెంటనే చల్లని, గాలి విచే నీడ ప్రాంతానికి మార్చాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేర్చడానికి చల్లని నీటితో పలుమార్లు తడి గోనే సంచులు కప్పి నీళ్లు చల్లాలి. తాగే నీటిని అందుబాటులో ఉంచి పశువైద్యులను సం ప్రదించాలి.

● పశువైద్యుల పర్యవేక్షణలో శరీర ఉష్ణోగ్రత, నొప్పులు తగ్గించడానికి అనా ల్జిన్ ఇంజక్షన్ వేయాలి

● వడదెబ్బ లక్షణాలు తగ్గించడానికి పశువులను మగతలో ఉండాటానికి క్లోరోపామజిన్ వంటి ట్రాంక్విలైజర్స్ వాడాలి

● రక్తంలో డెక్ట్రోజ్ సెలన్ ఎక్కించడం ద్వారా శరీరానికి సరిపోను గ్లూకోజ్, ఎలక్ట్రోలైట్ అంది పశువులు నీరసం నుంచి బయట పడతాయి.

నివారణ చర్యలు

● వేసవిలో పగటి వేళల్లో పశువుల్ని మేతగా వదలకూడదు. ఉదయం, సాయంత్రం చల్లగా ఉండే సమయాల్లో మాత్రమే బయటకు తీసుకువెళ్లాలి. తాగే నీరు అందుబాటులో ఉంచాలి

● పశువుల్ని రోజుకు 3 నుంచి 4 సార్లు చల్లని నీటితో కడగాలి. నీటి చెరువులు, కుంటలు ఉన్న చోట పశువుల్ని నీటిలో ఉంచాలి

● వెలుతురు గాలి ఎక్కువగా ప్రసరించే ఎత్తైన పశువుల కొట్టాలను గడ్డితో నిర్మించాలి. రేకుల కొట్టాలపై వరిగడ్డి కప్పి మధ్యాహ్నం సమయంలో నీళ్లు చల్లాలి. వడగాలి ప్రభావం పడకుండా గోనే సంచి పరదాలు కట్టి నీళ్లు చిలకరించాలి.

ఫోటో న్యూస్



జాతీయ రహదారిపై ఎండమావుల దృశ్యాలు

అందమైన ఎండమావులు



ఆదిలాబాద్ జిల్లాలో ఎండ తీవ్రత ఎంత ఉందో ఈ చిత్రాన్ని చూస్తేనే తెలుస్తుంది. ప్రస్తుతం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో పగటి సమయంలో ఎండలు మరింత దంచికొడుతున్నాయి. తాజాగా జాతీయ రహదారిపై వీటి ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. వాహనాలు వెళ్తుంటే అందమైన ఎండమావులు వాటి వెంట వెళ్తున్నట్లు కనిపిస్తున్నాయి.

● (ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్ స్టాఫ్‌ఫొటోగ్రాఫర్)

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 38.5 । కనిష్ఠం 24.6

నిర్మల్
జిల్లా వార్తలు

శనివారం 12 ఏప్రిల్ 2025



అడుగడుగునా నిర్లక్ష్యం

- బాసర ఆలయంలో రెగ్యులర్ ఈఓ లేక.. అనేక సమస్యలు
- ఎవరికి వారే.. గోదావరి తీరే..
- భక్తులకు 'హెల్ప్‌లెస్' వ్యవస్థ.. ఎండల్లో తీవ్ర అవస్థ
- ఇబ్బందుల్లో యాత్రికులు.. పట్టించుకోని అధికారులు

బాసర, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారి దేవస్థానంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. ఎవరికి వారే గోదావరి తీరే అన్న చందంగా తయారైంది. పట్టించుకునే నాథుడు లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉన్న ఈఓను తీసేసిన దేవాదాయశాఖ ఇన్‌చార్జిని నియమించింది. ఫలితంగా ఆలయంలోని కిందిస్థాయి సిబ్బందే కాకుండా కీలకస్థానాల్లో ఉన్న అధికారులు ఎప్పుడు వస్తున్నారో వెళుతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. భక్తులకు కనీసం సమాచారం దొరికే వ్యవస్థ లేకపోవడం ఇక్కడున్న దుస్థితిని తెలియజేస్తుంది. అమ్మవారి దర్శనానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా వేసవిలో భక్తులు రద్దీ అధికంగా ఉంటుంది. ఇక్కడికి వచ్చిన భక్తులకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సరైన పాలన లేక మరిన్ని కష్టాలు ఎదుర్కొనేలా చేస్తుంది.


దేవస్థాన కార్యాలయం

● గాడి తప్పిన పాలన

ఆలయంలో పరిస్థితి దారుణంగా మారింది. పాలన వ్యవస్థ ఎక్కడ ఉందా అనే అనుమానం ఏర్పడుతోంది. ఎవరు ?.. ఎప్పుడు వస్తున్నారో ఏ పనులు చేస్తునారో ఆ అమ్మవారికే తెలియాలి. ప్రస్తుతం కీసరగుట్ట శివాలయం ఈఓ సుదాకర్‌రెడ్డిని బాసర ఆలయానికి ఇన్‌చార్జి అధికారిగా కొనసాగుతున్నారు. అక్కడి నుంచి ఇక్కడికి దూరం 220 కిలోమీటర్ల కంటే ఎక్కువ కావున ఇక్కడి అదనపు బాధ్యతలను పేరుకే అన్నట్లు ఉంది. నెలలో ఒక్కటి రెండు సార్లు మాత్రమే బాసర వస్తున్నారు. అది కూడా ప్రోటోకాల్, ఇతర అత్యవసర రోజుల్లో ఇక్కడ ఉంటున్నారు. దీంతో ఇక్కడ పూర్తిస్థాయిలో పాలన పడకేసింది. అడిగేవారు లేరు కావున కొంతమంది సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారనే ఆరోపణలున్నాయి. మరికొంతమందికి సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యం అయిపోయింది. ఆలయంలో పనిచేసే కీలకస్థానాల్లో ఉన్న అధికారుల తీరుపై విమర్శలు ఉన్నాయి. విధులకు రావడం, మధ్యలో ఇష్టం వచ్చినట్లు వెళ్లిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కీలకస్థానాల్లో ఉన్న అధికారులే ఇలా చేస్తుంటే ఇక కింది స్థాయి సిబ్బంది గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల అన్ని విభాగాల్లో ఇలాంటి పరిస్థితే నెలకొంది. బయోమెట్రిక్ ఉన్నప్పటికీ ఆలస్యంగా వస్తే చర్యలు తీసుకునే నాథుడు లేకపోవడంతో పరిస్థితి రోజు రోజుకు దిగజారుతుంది. డ్యూటీలకు ఎగనామం పెట్టి తర్వాత రోజుల్లో వచ్చి సంతకాలు చేస్తున్నరనే ఆరోపణలున్నాయి.

● భక్తులకు ఇక్కట్లు

ప్రతి పర్యాటక కేంద్రం, ఆధ్యాత్మిక కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఉంటుంది. యాత్రికులు క్షేత్రంలో గల అవసరాల గురించి సందేహాలను, ఇతర వసతుల గురించి తెలుసుకునేందుకు వీలుంటుంది. బాసరలో మాత్రం అలాంటి విచారణ కేంద్రం లేదు. దీంతో వచ్చిన భక్తులకు కనీసం దేవస్థాన తరపునుంచి స్థానిక సమాచారం దొరకని పరిస్థితి నెలకొంది. వేసవి సెలవులు కావున భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. తాగునీటి వసతి కోసం చలివేంద్రాల ఏర్పాటుతో పాటు, ,ఎండ వేడితో భక్తులకు ఇబ్బందులు ఎదుర్కోకుండా వెదురు పందిర్ల ఏర్పాటు ఇప్పటీ వరకు చేపట్టలేదు. ఆలయం వద్ద కనీసం భక్తులకు సరిగ్గా తాగునీరు దొరకని పరిస్థితి నెలకొంది. దాతలు తాగునీటి కోసం ఇచ్చిన వాటర్ కూలర్ల నిర్వహణ లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే భక్తుల సమస్యల చిట్టా కొండంత ఉంటుంది.




దేవరకోటలో వైభవంగా వేంకటేశ్వర కల్యాణం


కల్యాణోత్సవంలో పాల్గొన్న శ్రీహరిరావు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం దేవరకోట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. 68వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరి రావు కల్యాణంలో పాల్గొన్నారు. పట్టణ నలుమూలల నుండి భక్తులు తరలి వచ్చారు. కల్యాణోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కమిటీ ఛైర్మన్ కొండ శ్రీనివాస్, సభ్యులు, అర్చకులు నవీన్, రామకళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన హనుమాన్ ఆలయాలు


ముస్తాబైన ఆలయం.. హనుమాన్ విగ్రహానికి అలంకరణ

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో శనివారం హనుమాన్ జయంతి కోసం ఆలయాలు ముస్తాబయ్యాయి. నిర్మల్ డిపో సమీపంలోని ఆలయంతో పాటు పలు వీధుల్లో కొలువైన హనుమాన్ ఆలయాలు రంగు రంగుల విద్యుత్ దీపాలు, తోరణాలతో అందంగా అలంకరించారు. ఆయా కమిటీలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల ధర్నాకు సంఘీభావం

బాసర,ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి):బాసర ఆర్జీయూకెటీ ట్రిపుల్ ఐటీ వద్ద తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుకు శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు.ప్రొఫెసర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా అరెస్ట్ చేయడం అన్యాయమని చేప్పారు.ఎన్నికల కంటే ముందు మాట తప్పడం ముఖ్యమంత్రికి అలవాటుగా మారిందని విమర్శించారు.

అదనపు కలెక్టర్ దంపతులకు సన్మానం



నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆయన సతీమణి బరిరా ఫరీద్‌లను శుక్రవారం జిల్లా గ్రంథాలయంలో సన్మానించారు. బరిరా ఫరీద్ ఇటీవల గ్రూప్- 1 పరీక్షలో 68వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

● బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ పిలుపు


భైంసాలో పార్టీ రజతోత్సవ పోస్టర్లను విడుదల చేస్తున్న ముథోల్ నియోజక వర్గ బీఆర్ఎస్ ప్రతినిధులు

భైంసా, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించి 24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ సంవత్సరములోకి అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ వేడుకలను విజయంతం చేయాలని ముథోల్ నియోజక వర్గ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం భైంసాలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో పార్టీ సమన్వయ కమిటీ ప్రతినిధులు విలాస్ గాదేవార్,లోలం శ్యామ్ సుందర్, పి.రమాదేవి, డా. కిరణ్ కోమ్రేవార్‌ల నేతృత్వంలో రజతోత్సవ వేడుక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ నియోజక వర్గ పరిధి నుంచి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు తరలి రావాలన్నారు. ఇదే క్రమంలో నియోజక వర్గ పరిధిలోని ప్రతి మండల పరిధి నుంచి వేయి మంది చొప్పున మొత్తం 8 వేల పైగా జనాన్ని రజతోత్సవ సభ కోసం సమీకరించాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని పార్టీ ప్రతినిధులు గ్రామ గ్రామాన పర్యటనలు చేపట్టి పార్టీ రజతోత్సవ వేడుకల విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పార్టీకి నియోజక వర్గ పరిధిలో పూర్వవైభవం తీసుకవచ్చేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కంకణబద్దులు కావాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవ పోస్టర్లను అవిష్కరించారు. సన్నాహక సమావేశంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ గంగాచరణ్, పార్టీ ప్రతినిధులు పడకంటి దత్తు, సతీష్ అరేపల్లి, గంగాశ్యామ్, దశరథ్, అశోక్(ఆష్టా), తెలంగాణ శ్రీను, గాడేకర్ రమేష్, రావుల పోశెట్టిలతో పాటు ఏడు మండలాల , భైంసా మున్సిపల్ పరిధిలోని పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.

కృష్ణజింకను తరిమిన ఊరకుక్కలు..

రక్షించి అధికారులకు అప్పగించిన గ్రామస్థులు


జింకను తరలిస్తున్న ఫారెస్టు సిబ్బంది

ముథోల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్ గ్రామం పక్కకు శుక్రవారం సాయంత్రం వచ్చిన ఓ కృష్ణజింకను ఊర కుక్కలు వెంబడించాయి. అది గాబరపడి స్థానిక తహాసిల్దార్ కార్యాలయం ఆవరణలోకి పరిగెడుతూ వచ్చింది. దీన్ని గమనించిన స్థానికులు కుక్కలు తరిముతున్న జింకను కుక్కల బారి నుండి కాపాడి పట్టుకొని తహసీల్దార్ శ్రీకాంత్‌కు, ఎస్సై సంజీవ్‌కు సమాచారం అందించారు. వెంటనే జింకను స్వాధీనం చేసుకున్న అధికారులు ఫారెస్ట్ ఆఫీసర్ వేణుగోపాల్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్ తన సిబ్బందితో ముథోల్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. పట్టుకున్న జింకను ఫారెస్ట్ అధికారులు స్వాధీనపర్చుకున్నారు. గాయాలైన జింకను స్థానిక పశువైద్య శాలలో చికిత్స నిర్వహించారు. దీన్ని అడవిలో వదిలి పెట్టనున్నట్లు ఎఫ్ఆర్‌వో తెలిపారు. ఊర కుక్కల బారి నుండి జింకను కాపాడి అప్పగించిన స్థానికులను అధికారులు, గ్రామస్థులు అభినందించారు.

'వేతనాలు ఇవ్వండి'

ముథోల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న తమకు మూడు నెలలకు సంబంధించిన వేతనాలు అందలేదని ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని 11 మంది జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలకు సంబంధించిన వేతనాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని శుక్రవారం తెలిపారు.

అడవిలో తప్పిపోయిన మహిళలను రక్షించిన ఎస్పీ


అటవీ ప్రాంతంలో మహిళలను అక్కున చేర్చుకున్న ఎస్పీ జానకి షర్మిల


కప్పన్‌పల్లి అటవీ ప్రాంతంలో తప్పిపోయిన మహిళలతో పోలీసులు, ఎస్పీ

మామడ, ఏప్రిల్ (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కప్పన్‌పల్లి గ్రామానికి చెందిన నలుగురు మహిళలు తూనికాకు కోసి బీడీలు చుట్టడం జీవనాధారంగా బతుకుతున్నారు. ఆ మహిళలు గురువారం సాయంత్రం చిట్టడవిలోకి వెళ్లి దారి తప్పిపోయారు. గురువారం ఉదయం వరకు ఇంటికి రాలేదు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా సంయుక్తంగా మూడు స్పెషల్ పోలీస్ బృందాలతో అడవిలో డ్రోన్‌ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టి తప్పిపోయిన నలుగురు మహిళలను రక్షించి సురక్షితంగా వారి ఇంటికి చేర్చారు. వారి కుటుంబాలకు ఆపద్బంధులా నిలిచారు. ఎస్పీ ప్రత్యక్షంగా పోలీస్ బృందాలతో అడవిలో గాలింపు చర్యలు చేపట్టి అధునాతన సాంకేతిక పరిజ్ఞానమైన డ్రోన్లతో పరిశీలించగా తప్పిపోయిన నలుగురు మహిళలు భీమన్న గుట్ట దగ్గర ఉన్నట్టుగా గుర్తించిన ఎస్పీ వారి దగ్గరకు వెళ్లి సురక్షితంగా మహిళలను వారి ఇంటికి చేర్చారు. తప్పిపోయిన మహిళలను సురక్షితంగా ఇంటికి చేర్చిన ఎస్పీ జానకీషర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనాలతో పాటు పోలీస్ బృందాలను గ్రామస్థులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఆడపిల్లలు, మహిళలు ఎలాంటి ఆపదల్లో ఉన్న ఈ పోలీసు అక్క మీకు రక్షణలా ఉంటుందని హామీ ఇచ్చారు. తప్పిపోయిన మహిళలను రక్షించడంలో పాల్గొన్న పోలీస్ బృందాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సోన్ సీఐ బి. గోవర్ధన్‌రెడ్డి, ఎస్సైలు టి. అశోక్, రాహుల్ గైక్వాడ్, కృష్ణసాగర్‌రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

అవ్వ.. నీకు పునర్జన్మ వచ్చేనే..

అవ్వ నీకు పునర్జన్మ వచ్చింది అంటూ తన కుటుంబ సభ్యురాలిని పట్టుకొని రోదిస్తున్న తల్లీ కూతురి సన్నివేశం అందరినీ కంటతడి పెట్టింది. ఒక రాత్రంతా దట్టమైన అడవిలో ఉండి ఊరికి చేరుకోగానే వాళ్ల ఆనందాన్ని కుటుంబీకులతో కన్నీటితో పంచుకున్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటే తగిన గుణపాఠం చెబుతా

● ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధిని అడ్డుకుంటే వారికి తగిన గుణపాఠం చెబుతానని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. ముథోల్ ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. తన హయాంలో అభివృద్ధిని కొంతమంది అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కొంతమంది నాయకులు కావాలని అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, వారికి తగిన గుణపాఠం చెబుతానని ఎమ్మెల్యే హెచ్చరించారు. తన హయాంలో తనకు మంచి పేరు వస్తుందని కొంతమంది నాయకులు దురుద్దేశంతో అభివృద్ధికి అడ్డు తగులుతున్నారని ఆయన ఆరోపించారు. అభివృద్ధిని కోరుకునే వారికి పార్టీలకు అతీతంగా తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీ కావడంతో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందడం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అనంతరం ముథోల్, తానూర్ మండలాలకు చెందిన 63 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆనంద్‌రావు పటేల్, ముథోల్ తహసీల్దార్ శ్రీకాంత్, తానూర్ తహసీల్దార్ లింగమూర్తి, మండల బీజేపీ అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు తాటివార్ రమేష్, శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, రాజేందర్, దేవోజి భూమేష్, జీవన్, శివాజీ పటేల్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే

తానూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే రామరావుపాటిల్ చెక్కులను పంపిణీ చేశారు. ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 30 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లింగమూర్తి, మండల బీజేపీ అధ్యక్షులు లక్ష్మణ్‌రెడ్డి, నాయకులు యతాళం చిన్నారెడ్డి, శివాజిపాటిల్, మారుతి, సోమనాథ్, మాధవ్‌రావు, ఆనంద్, తదితరులున్నారు.

కేజీబీవీలో ఆకట్టుకున్న పోలీసు అక్క




నిర్మల్ రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా కానిస్టేబుల్ లక్ష్మీ మండలం లోని అనంతపేట్ కేజీబీవీని శుక్రవారం సందర్శించింది. రాత్రి అక్కడే బస చేస్తున్న ఎస్సై లింబాద్రి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ విద్యార్థులతో కలిసిపోయి అక్కడే భోజనం చేసి, విద్యార్థుల స్థితిగతులు, సైబర్ క్రైమ్, బ్యాడ్ టచ్ గుడ్ టచ్‌తో పాటు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా వారికి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ఎలా అధిగమించాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, సాధ న, సమత, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య



కుభీర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన పోనకంటి సాయినాథ్(46) అనే వ్యక్తి మద్యానికి బానిసై శుక్రవారం ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సాయినాథ్ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. తన కుమార్తె అయిన పొనకంటి రాణి గత 15 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో మృతుడు సాయినాథ్ మద్యానికి మరింత బానిసయ్యాడు. గురువారం తాగిన మత్తులో ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. శుక్రవారం ఆచూకి కోసం వెతకగా తాము కౌలుకు తీసుకున్న వ్యవసాయ భూమి సమీపంలో గల వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన విషయాన్ని గ్రామస్థులు కుటుంబీకులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. మృతుడి కుమారుడు పొనకంటి బాలాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

వక్ఫ్‌బిల్లును రద్దు చేయాలని నిరసన


తానూర్‌లో నిరసన తెలుపుతున్న ముస్లింలు

తానూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్‌బోర్డు బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం తానూర్ మండల కేంద్రంలో ముస్లీం మైనార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం మైనారిటీ హక్కులకు రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తుందని మండి పడ్డారు. నల్లబ్యాడ్జీలను ధరించి వక్ఫ్‌బోర్డు బిల్లు పట్ల తమ నిరసనను ప్రదర్శించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రఫీక్‌ఖాన్, అక్బర్‌ఖాన్, షన్వాజ్‌ఖాన్, అబ్దుల్‌రెహమాన్, అహ్మద్‌ఖాన్, ముస్లీం మత పెద్దలున్నారు.

ఇంటిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి


మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : ఇంటిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు బాధితురాలు నిగులపు రాజు, శేఖర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. తమ ఇంటిని ఇప్పించాలని, కబ్జాదారులపై చర్య తీసుకోవాలని, వెంటనే కబ్జాదారులు అయిన ప్రతాప్‌సింగ్‌ను ఆ ఇంటి నుంచి వెళ్లగొట్టాలని కేసు నమోదు చేయాలని, ఆ స్థలాన్ని విక్రయించిన కౌన్సిలర్ నల్లూరి పోశెట్టిని కూడా అరెస్ట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి పాల్గొన్నారు.